# రైతులను మోసం చేసిన రేవంత్ దిగిపో..

- రైతుభరోసా ఎగవేతపై భగ్గుమన్న బీఆర్‌ఎస్ నేతలు, రైతన్నలు
- ప్రభుత్వ తీరును నిరసిస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో
- సీఎం రేవంత్ దిష్టిబొమ్మలతో దహనం
- రణరంగంగా మారిన కొల్లాపూర్
- పెంట్లవెల్లిలో పోలీసులు, బీఆర్‌ఎస్ శ్రేణుల మధ్య స్వల్ప వాగ్వాదం


కల్వకుర్తి పాలమూరు చౌరస్తాలో ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, రైతులు

కల్వకుర్తి, అక్టోబర్ 20 : ఇచ్చిన హామీలను అమలు చెయ్యకుండా రైతులకు పంగనామాలు పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ దిగిపో.. రైతులను వంచించిన నీకు సీఎం పదవిలో కూర్చునే అర్హతలేదని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రైతులు ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో రాస్తారోకో చేశారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని రేవంత్ సర్కార్ రైతులను వంచించడాన్ని నిరసి స్తూ బీఆర్‌ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో పాలమూరు చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, మండలపార్టీ అధ్యక్షుడు విజయ్‌గౌడ్ తదితరులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. రేవంత్ ప్రభుత్వం రైతులను అరిగోస పెడుతుందని మండిపడ్డారు. రైతుభరోసా ఇవ్వకుండా కొర్రీలు పెట్టేందుకు సబ్‌కమిటీ అంటూ కాలయాపన చేస్తుందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహెద్, కౌన్సిలర్లు సూర్యప్రకాశ్‌రావు, మనోహర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు గణేశ్, పుల్లారెడ్డి, లింగం, కిషోర్, వాహెద్, సైదులు, రాజు, సూరి, రుక్నొద్దీన్‌తోపాటు బీఆర్‌ఎస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ రైతు వ్యతిరేకి

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 20 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతువ్యతిరేకి అని గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ హన్మంతరావు అన్నారు. తెలకపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన రైతుభరోసా, తదితర హామీల అమలులో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ బీఆర్‌ఎస్ పిలుపుమేరకు రాస్తారోకో నిర్వహించారు.

### ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

వెల్దండ, అక్టోబర్ 20 : రైతులను అడుగడుగున మోసగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని బీఆర్‌ఎస్ నాయకుడు చల్లా మధుసూదన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా ఎగవేతను నిరసిస్తూ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు ఆదివారం వెల్దండలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట, జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, నిరంజన్, ఆనంద్, దేవేందర్, ప్రసాద్, శేఖర్, ప్రభాకర్, బాలకృష్ణ, రవి, శ్రీను, మల్లేశ్ ఉన్నారు.

### బీఆర్‌ఎస్ నాయకుల రాస్తారోకో

ఊర్కొండ, అక్టోబర్ 20 : ఖరీఫ్ సీజన్‌కు రైతుభరోసా ఇచ్చేది లేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో కల్వకుర్తి-జడ్చర్ల 167 జాతీయ రహదారిపై బీఆర్‌ఎస్ నాయకులు, రైతులు రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మకు నిప్పంటించి నినాదాలు చేశారు. దీంతో జాతీయ రహదారిపై రెండు కిలోమీటర్ల వరకు వాహనాలు నిలిచిపోయాయి.

### రణరంగంగా మారిన కొల్లాపూర్

కొల్లాపూర్/ పెద్దకొత్తపల్లి/ పెంట్లవెల్లి, అక్టోబర్ 20 : రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ శ్రేణులు, రైతులు నిప్పులు చెరిగారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, మాజీ ఎమ్మెల్యే బీరంహర్షవర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్‌ఎస్ నాయకులు, రైతుల ధర్నాలు నినాదాలతో మార్మోగింది. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులను పోలీసులు అడ్డుకోవడంతో కొంత ఉద్రిక్తత చోటుచేసుకున్నది. పెద్దకొత్తపల్లిలో రైతులకు ఇచ్చిన హామీలపై బీఆర్‌ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. కొల్లాపూర్‌లో బీఆర్‌ఎస్ నాయకులు భారీఎత్తున మాజీ ఎమ్మెల్యేబీరం నివాసంనుంచి ఎన్టీఆర్‌సర్కిల్ మీదుగా, బస్టాండ్ వరకు రాస్తారోకో నిర్వహించారు. బస్టాండ్ నుంచి బస్సులు రాకుండా బీఆర్‌ఎస్, రైతులు అడ్డుకున్న ప్రయాణికులనుంచి ధర్నాకు మద్దతు లభించడం కొసమెరుపు. కొల్లాపూర్‌లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాంచందర్ అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతకుంట శ్రీనివాసులు, వైస్‌చైర్మన్ ఉద్దూరు శ్రీను, మున్సిపల్ బీఆర్‌ఎస్ కమిటీ అధ్యక్షుడు సాంబశివుడు, మున్సిపల్ బీఆర్‌ఎస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా శ్రీనివాసులు, మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కాటం జంబులయ్య, బీఆర్‌ఎస్ యువ నాయకులు కేశవులు, హరికృష్ణ, మాజీ ఎంపీటీసీలు శంకర్, కొండ్ర బిచ్చయ్య కుడికిళ్ల బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు కృష్ణయ్య మాట్లాడారు. పెద్దకొత్తపల్లిలో జరిగిన ధర్నా కార్యక్రమంలో రైతుసమితి మాజీ మండల అధ్యక్షుడు నాగరాజు, బీఆర్‌ఎస్ మండలనాయకులు రవిలు మాట్లాడారు. పెంట్లవెల్లిలో జరిగిన ధర్నా కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ విజయరామరావు బీఆర్‌ఎస్ నాయకులు రాజేశ్, సురేందర్‌గౌడ్, ఎస్కే ఖాజ, డాక్టర్ బ్రహ్మం, గౌస్, రఫీ, అబ్దుల్‌హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.


అమ్రాబాద్: పదరలో నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

### రైతు భరోసా ఎగవేతపై బీఆర్‌ఎస్ నిరసన

కోడేరు, అక్టోబర్ 20 : రైతుభరోసా ఇవ్వకుండా ఎగవేతపై బీఆర్‌ఎస్ పార్టీ పిలుపు మేరకు మండల కేంద్రం బస్టాండ్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం బీఆర్‌ఎస్ నాయకులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ కోడేరు అధ్యక్షుడు శ్రీశైలం, మండల నాయకులు బొట్టువెంకటస్వామి, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, మాజీ వార్డుసభ్యులు బాలస్వామి, మహేశ్ పాల్గొన్నారు.

### తిమ్మాజిపేటలో రాస్తారోకో

తిమ్మాజిపేట, అక్టోబర్ 20 : రైతుభరోసా ఖరీఫ్ పంటకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు మండలకేంద్రంలో ఆదివారం బీఆర్‌ఎస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు రోడ్డుకు అడ్డంగా నిబడటంతో వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మతో దహనానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జోగు ప్రదీప్, మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి,నాయకులు వేణుగోపాల్‌గౌడ్, స్వామి, హుస్సేని, మోహనచారి, రవీందర్‌రెడ్డి, ప్రశాంత్, అయూబ్‌ఖాన్, నాగరాజుగౌడ్ పాల్గొన్నారు.

### అచ్చంపేటలో..

అచ్చంపేటటౌన్, అక్టోబర్ 20 : బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు ఆదేశానుసారం ఆదివారం అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రైతునిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అమీనొద్దీన్, కౌన్సిలర్లు రమేశ్ రావు, ఖాజా కుతుబుద్దీన్, ప్రవీణ్‌కుమార్ గౌడ్, పెంటయ్య, రాకేశ్, రవీందర్, సురేశ్, కృష్ణమాచారి, నిరంజన్, మాజీ సర్పంచ్ కిషన్, రాజేశ్ పాల్గొన్నారు.

### రైతులను ముంచిన కాంగ్రెస్

అమ్రాబాద్, అక్టోబర్ 20 : ఎకరాకు రూ.15వేలు రైతుభరోసా ఇస్తామని చెప్పి రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ముంచిందని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోలిశ్రీనివాసులు ఆదివారం అన్నారు. పదర మండల కేంద్రంలో రైతులు, బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ శంకర్‌మాదిగ, ప్రజాప్రతినిధులు రాంబాబు, ముత్యాలు, వెంకటయ్య, రమేశ్, శ్రీనివాసులు, నిరంజన్, అంజి, జనార్దన్ పాల్గొన్నారు.

### రైతుభరోసాను జమ చేయాలి

లింగాల, అక్టోబర్ 20 : వానకాలం రైతుభరోసాను వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని మండల బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రానోజీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం బీఆర్‌ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, బీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాసులు, శ్రీను, చిన్న, నాగరాజు, నాగయ్య, ప్రణయ్‌కుమార్, అజీం, రాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

### ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, అక్టోబర్ 20 : రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేసిందని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్‌రావు అన్నారు. ఆదివారం ఉప్పునుంతలలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో ప్రభాకర్, శ్రీనివాసులు, గెలువయ్య, నరేందర్, కురుమయ్య, తిరుపతయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్ శ్రేణుల నిరసన

బల్మూరు, అక్టోబర్ 20 : కాంగ్రెస్ ఎన్నికల ముందు రైతులకు రైతు భరోసా ఇస్తామని చెప్పి ప్రభుత్వం ఏర్పాడిన తర్వాత రైతులను మోసం చేసిందని బీఆర్‌ఎస్ నాయకులు పేర్కొన్నారు. వారు రాస్తారోకో చేపట్టి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం బీఆర్‌ఎస్ నాయకులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో విండో చైర్మన్ నర్సయ్య, నాయకులు నాగయ్య, రఫీ, సురేశ్, నర్సింహ, శ్రీశైలం, రాములు, తిరుపతయ్య, మల్లేశ్, రమేశ్ ఉన్నారు.

### బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన

బిజినేపల్లి, అక్టోబర్ 20 : రాష్ట్ర బీఆర్‌ఎస్ పార్టీ పిలుపు మేరకు స్థానిక నాయకులు ఆందోళన నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, పులేందర్ రెడ్డి, బాలస్వామి, మహేశ్వర్‌రెడ్డి, మల్లికార్జున్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.


పెంట్లవెల్లిలో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులను బలవంతంగా అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు


కొల్లాపూర్ పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, రైతులు


కొల్లాపూర్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


తిమ్మాజిపేటలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


వెల్దండలో నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు, రైతులు


లింగాలలో నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నేతలు


బల్మూరులో పోలీస్‌స్టేషన్‌లో బీఆర్‌ఎస్ నేతలు


బిజినేపల్లిలో ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


పెద్దకొత్తపల్లిలో ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు


ఊర్కొండలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు


కోడేరులో నిరసన తెలుపుతున్న నాయకులు కార్యకర్తలు


అచ్చంపేటలో నిరసనలో బీఆర్‌ఎస్ నాయకులు

## భైరాపూర్-కలకొండ బీటీరోడ్డు పూర్తి చేయాలి


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

వెల్దండ, అక్టోబర్ 20 : మండలంలోని భైరాపూర్ నుంచి కలకొండ వెళ్లే రహదారిని పూర్తి చేయాలని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డిని భైరాపూర్ గ్రామస్తులు కోరారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో వినతిపత్రం అందజేశారు. గతేడాది కలకొండ నుంచి కుందారంతండా మీదుగా భైరాపూర్‌కు బీటీ రోడ్డు వేసేందుకు కంకర పరిచారని, రోడ్డును అర్ధంతరంగా నిలివేయడంతో కంకర రోడ్డుపై రాకపోకలకు ఇబ్బంది మారిందన్నారు. వెంటనే బీటీ వేయించాలని కోరారు. ఎమ్మెల్యేకు బొకే అందజేసి, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**
★ NASIRUNNISA W/o SHAIK NASEERUDDIN, R/o.H.No.4-9-15, Vegitable Market, Narayanpet Town & Dist. My Husband passport my name as NASEERA BEGUM, I have changed my name as NASIRUNNISA W/o SHAIK NASEERUDDIN.
NT-MBNR

**CHANGE OF NAME**
★ SHAIK NASEERUDDIN S/o SHAIK HUSSAIN, R/o H.No.4-9-15, Vegitable Market, Narayanpet Town & Dist. My old passport name as SHAIK NASEER S/o SHAIK HUSAIN, I have changed my name as SHAIK NASEERUDDIN S/o SHAIK HUSSAIN.
NT-MBNR

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

# రైతుభరోసా నిధులను విడుదల చేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు

అచ్చంపేటటౌన్, అక్టోబర్ 20 : రైతు భరోసా నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలోని టీఎన్జీవో భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం కావస్తున్న రైతులకు రైతు భరోసా డబ్బులు వేయకపోవడం దుర్మార్గమైనదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు అనేక బహిరంగ సభల్లో రాష్ట్ర ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చారని ఏ వాగ్దానాన్ని కూడా అమలుచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆత్మ విమర్శ చేసుకొని రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దేశనాయక్, నాయకులు శంకర్‌నాయక్, మల్లేశ్, సైదులు, అడ్వకేట్ మల్లేశ్, శివకుమార్, రాములు, నిర్మలమ్మ, వెంకటయ్య, బక్కయ్య, వాల్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

## వ్యవసాయ పరికరాల పంపిణీ

అచ్చంపేటరూరల్, అక్టోబర్ 20 : మండలంలోని ఐనోల్, సింగారం గ్రామాల్లో ఆదివారం ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలను పంపిణీ చేసినట్లు డీవో లింగస్వామి యాదవ్ తెలిపారు. సింగారంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అచ్చంపేట మండలాన్ని తమ సంస్థ దత్తత తీసుకుందని రైతుల సంక్షేమానికి వ్యవసాయంలో సలహాలు సూచనలు చేస్తామన్నారు. రసాయన ఎరువులు, పురుగల మందులను తగ్గించి సేంద్రియ వాడకాన్ని పెంచాలన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సీఎఫ్ చరణ్, సింగారం ఉమ్మడి పంచాయతీ ట్రైనర్ రవీందర్ పాల్గొన్నారు.


సోలార్ ట్రిప్స్ పంపిణీ చేస్తున్న సభ్యులు

## డీఎస్సీ నియామకాలపై విచారణ చేపట్టాలి


డీఈవోకు వినతిపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 20 : విద్యాశాఖ కార్యాలయంలో డిప్యుటేషన్, 2024 డీఎస్సీ నియామకాలపై వచ్చిన అవినీతి, అవకతవకలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య, ధర్మ టీచర్స్ యూనియన్, స్టేట్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డీఈవో గోవిందరాజులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ విద్యాశాఖ ఇటీవలి కాలంలో తరచూ వివాదాలకు గురవ్వడం విచారకరమన్నారు. డిప్యుటేషన్‌లో జరుగుతున్న అక్రమాలు, ఇటీవల డీఎస్సీ పోస్టుల భర్తీలో వచ్చిన ఆరోపణలపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. కొందరు విద్యాశాఖ పనితీరును దిగజార్చేలా చేస్తుండటం వల్ల మానసికంగా ఉపాధ్యాయులు, సిబ్బంది ఇబ్బందులకు కూడా గురవుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో అక్రమాలపై విచారణ జరిపించి వాస్తవాలను ప్రజల ముందుంచేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర కోఆర్డినేటర్ వంకేశ్వరం నిరంజన్, ఆయాసంఘాల నాయకులు విష్ణుమూర్తి, గుడిపల్లినిరంజన్, కూరాకుల ఆంజనేయులు, కొంగరి జానయ్య, అర్జున్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్నను దర్శించుకున్న ఉన్నతవిద్యామండలి చైర్మన్

బిజినేపల్లి, అక్టోబర్ 20 : మండలంలోని వట్టెం గ్రామంలో వేంకటేశ్వర స్వామిని ఆదివారం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి దర్శించుకున్నారు. అనంతరం ఆయనను ఆలయ సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా వెంకన్న స్వామి పవిత్రోత్సవాల చివరి రోజు సందర్భంగా మహాపూర్ణాహుతి, అర్చనలు, అభిషేకాలు, పవిత్రమాలధారణ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రతాప్‌రెడ్డి, చంద్రారెడ్డి, ఈశ్వరయ్య, రాజశేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె విరమించిన కార్మికులు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 20 : నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలో 2021నుంచి కార్మికులకు రావాల్సిన పెండింగ్ ఏరియర్స్, జనవరి నుంచి రావాల్సిన వేతనాలు చెల్లిస్తామని మున్సిపల్ కమిషనర్ ఇచ్చిన రాతపూర్వక హామీతో సమ్మె విరమిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి పొదిల రామయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులతో వెట్టిచాకిరి పని చేయించుకుంటున్న అధికారులు కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించడం లేదని, అడిగితే పనిలో నుంచి తొలగిస్తున్నారని విమర్శించారు. ఒక్కరోజు పనికి రాకుంటే వారం రోజులు పనిష్మెంట్ ఇస్తూ మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగులైన తండ్రికొడుకులు వేతనాల చెల్లింపులో దోపిడీకి పాల్పడుతుంటే, మరొకరు కార్మికులను బెదిరిస్తున్నారన్నారు. కార్మికుల సమస్యలపై సమ్మెకు సిద్ధమవుతుంటే కమిషనర్ రాతపూర్వకంగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో విరమిస్తున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీను, ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత, కౌన్సిలర్లు కావలి శ్రీనివాసులు, నిజాముద్దీన్, కార్మికులు శేఖర్, భీముడు, రమేశ్, బాలరాజు, వెంకటయ్య, సత్యం పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న కార్మికులు